# కరుణ



నిర్మలమైన ఆకాశం చూస్తుండగా మారిపోయింది. ంత్రితము ఆకాశానవున్న లేతవెలుగు చీకటిలో కలిసిపోయింది. ప్రకృతికాంత మేలి ముసుగులో, వెండిరేకుల అద్దకంలా మెరుస్తున్న మెరుపులు కాలవురుషుని కవ్విస్తున్నట్లుగా కదిలి అంతలో మాయమవుతున్నాయి. వెర్రిగాలి ఆవేశంలో వినుకుల్ని తనకు తోచినట్లు మోసుకుపోతుంది. తప్పిపోయిన పిల్ల దిక్కుతోచక నిలబడిపోయినటుగా చీకటి కదలక మెదలక స్థబ్దుగా నిలబడిపోయింది.

ఆస్పత్రి ఆవరణనంతా చీకటి పాలిసోంది మధ్య మధ్య రోగులు బాధలను భరించలేక చేసే ఆక్రందనలు, ఆ నిశ్శబ్ద వాతావరణాన్ని భయంకరంగా చేస్తున్నాయి.

తొమ్మిది గంటలు మ్రోగాయి.

విశాలమైన హాస్పిటలులో 'ఏ నంబర్ వార్డ్' మూడో నంబర్ గదిలో కిటికీ దగ్గర వున్న మంచంమీద ముసుగుతన్ని పడుకొంది కరుణ

బయట ప్రకృతిచేసే గర్జనకు ఆమె చెవులు మూసుకొంది. "భయంకరమైన రాత్రి" అనుకుంది ఆమె ఆక్షణంలో.

హెూరు గాలికి గిలవిలలాడిపోతున్న కిటికీ రెక్కలను మూసివేసింది. అడపాతడపా వచ్చేమెరుపులవెల్తురు గూడరావటానికి ఆస్కారంలేకుండా బంధించటంతో ఆగది చిక్కని చీకటిని అలుముకుంది.

"తెలవారితే ఆపరేషన్. ఉంటానో, ఊడ్తానో" ఆ తలంపు మదిలో మెదలటంతో ఆమెమనస్సు బెంబేలు పడింది.

"రేవు తనను చూడటానికి ఎవ్వరు రారు" అనుకుంది బాధగా. కాస్సేపు గతంలోకి మళ్ళింది ఆమె మనస్సు.

తల్లీ తండ్రీ చిన్ననాటనే పోగా, కరుణ పెదనాన్నగారింట పెరిగింది. ఒకరోజు ఉన్నట్లుండి, ఎడతెగని దగ్గు ఆమెను పటుకొంది. డాక్టరు వచ్చి పరీక్షించి ఆమెకు 'గుండె జబ్బు' అని తేల్చాడు.

ఆమాట విని కరుణ మ్రాన్పడిపోయింది.

విధికి తనపట్ల కరుణ లేదని రూఢీచేసుకొంది.

యుక్తవయస్సు వచ్చిన పిలకి పెళ్ళిచేసే బాధ్యత తప్పిపోయినందుకు ఆ దంపతులు సంతోష పడ్డారు. మంచిరోజుచూసి గుంటూరు జనరల్ హాస్పిటలో చేర్పించారు కరుణను.

ఉన్నదో, పోయిందో చూడటానికి నెలకొకసారి వస్తుంటాడు పెదనాన్న- పేలవమైన నవ్వొకటి మెరిసింది కరుణ పెదాలమీద

"చీకటిలాంటి బ్రతుకుకు తోడు చీకటేనా! ఈ చీకటినుంచి వెలుగులోకి తీసుకువెళ్ళేవారు ఎవ్వరైనా వున్నారా?" కరుణఆకృతి ఎదురుగా నిల్చి అడిగింది కరుణను.

"అవును వున్నారు. ఆ కరుణా మూర్తి కిరణే" అనుకుంది కరుణ ఆశగా.

మళ్ళీ ఎందుకో ఆమె మనస్సు మూగవోయింది.

...తను లోకం దృష్టిలో రోగి- ఎందుకు పనికిరాని .. ఎండుమాను. కాని, ఆ మానును చిగురింపచేయటానికి తనశక్తినంతా వువయోగించి ఆశా కిరణాలను చూపిస్తున్నాడు- ఆ కిరణ్ తనవాడు—తనప్రాణం .. తన

**ఆశలుచచ్చి, జీవితంమీద విరక్తిచెంది, చావుకోసం ఎదురు చూస్తున్న తనకు.... జీవితంపట్ల అనురక్తి కలిగించాడు. మనస్సును దోచుకున్నాడు. తన మనస్సు యిచ్చాడు–అప్రయత్నంగా రెండునెలల క్రితం జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది.**

కాబోయ్....

జీవితంలో ప్రేమ అనే వస్తువు తనకు ఈ జన్మలో లభించదను కొనే సమయంలో తన పాలిట గొప్ప వరంలా వచ్చిన అమృత మూర్తి అతను

ఆశలు చచ్చి, జీవితంమీద విరక్తిచెంది, చావుకోసం ఎదురు చూస్తున్న తనకు...జీవితంపట్ల అనురక్తి కలిగించాడు. మనస్సును దోచుకున్నాడు. తన మనస్సు యిచ్చాడు-అప్రయత్నంగా రెండు నెలలక్రితం జరిగిన సంఘటన ఆమె కళ్ళముందు కదిలాడింది.

ఆరోజు సాయంత్రం—

అప్పుడే స్కూటరు దిగి, ఒంటరిగా కూర్చున్న కరుణదగ్గరకు వచ్చి కూర్చున్నాడు అతను.

"ఏమండీ.... కులాసానా?" ప్రశ్నించాడు.

ఓ వేడి నిట్టూర్పు విడిచి "ఆ.. ఏమి కులాసాలెండి. ఈ జీవితం ఎప్పుడు అంతం అవుతుందో, నాకీ వెతనుండి ఎప్పుడు విముక్తి లభిస్తుందోనని ఎదురు చూస్తున్నాను" బాధగా అతనివంక చూసింది.

"ఛ....ఏమిటండీ ఆ మాటలు. ఇరవై వసంతాలు నిండని ఈ వయస్సులో మీకీ వైరాగ్యం తగదు" నొచ్చుకుంటూ అన్నాడు అతను.

"అనురాగం కరువైన ఈ అనారోగ్యపు బతుకులో వైరాగ్యం కాక సుఖం వుంటుందా?!... మీరే చెప్పండి"

ఆమె కళ్ళలో నీళ్ళు సుడులు తిరుగుతున్నాయ్.

"చూడండీ మీబాధ నాకు అర్థమయింది మీ మనస్సుకు తెలియని ప్రేమమూర్తి మీవెంటే, మీకు ఎప్పుడూ సన్నిహితంగా వుండాలని కోరుకొనే వ్యక్తి, ఒకడున్నాడని మీకు తెలియదు...." అంటూ ఆమె కళ్ళలోకి చూశాడు.

'ఏమిటి మీర టున్నది? గుండె జబ్బుతో నానాటికీ క్షీణించిపోతున్న ఈ రోగిపట్ల అంత ప్రేమ, జాలి ఎవ్వరికండీ వుంది. నన్నేదో మీరు మభ్య పెట్టాలని .... అలా అంటున్నారు. నాకోసహాయంచేసి పెడ్తారూ" అంటూ అతనివంక చూసింది.

వెంటనే తనచూపులను శూన్యంలోకి మళ్ళిస్తూ "జీవితం పట రోతకలిగినప్పుడు ఆత్మహత్య చేసుకోక ఏం చేస్తాం....సులువుగా బాధ లేకుండా ప్రాణం పోవడానికి మార్గంచెబుతారూ డాకరు గారూ, మీకు తెలియక పోతుందా?!"

గొంతులో స్థిరత్వం, వైరాగ్యం, నైరాశ్యం విరక్తి మొదలయిన భావాలు దృఢంగా వున్నట్లు స్పష్టమవుతున్నాయి.

డాక్టరు బాధపడ్డాడు

ప్రాణానికి ప్రాణమయిచే, వ్యక్తులను విడిచి దూరంగా పోవటానికి ప్రయత్నిస్తున్నారా?! మిమ్మల్ని ఆరాధించే ప్రాణికి కూడ మనశ్శాంతి లేకుండా చేస్తారా! డాకరుగా నా విధి, మిమ్మల్ని గుండెబాధ నుండి విముక్తిచేయటానికి అహోరాత్రులు శ్రమిస్తున్నాను. కిరణ్‌గా, స్నేహశీలిగా ప్రేమమూర్తిగా మిమ్మల్ని దక్కట్టుకోటానికి ప్రతిక్షణం ప్రయత్నిస్తున్నాను. మీమనస్సు ...నాదని మీరు కాదనరనే నమ్మకంతో మిమ్మల్ని పెళ్ళాడాలని అనుకున్న నాకు, కాకుండా దూరంగా పోతారా ...ఇదేనా మీ మనోవాంఛ."

ఆమాటలు వింటూ ఆ క్షణంలో ఆమె మనస్సు మయూరంలా పురి విప్పి నాట్యం చేసింది. ఏదో తెలియని ఆశ ఆమెలో కలిగింది. తనంత అదృష్టవంతురాలు మరొకరు వుండరని మురిసిపోయింది. దేవుడునాడని గట్టిగా నమ్మింది

"డాక్టర్, నిజంగా మీరు అమృతమూర్తులు. ఉన్నత భావాలు కలవారు. ఆదర్శమూర్తులు. నా పాలిట దైవం ఎండిన మానుకి నీరుపోసి, చిగురింపచేసిన ఉత్తములు ...." అంటూ అతని చేతులు కళ్ళకద్దుకొంది.

"చాలు....చాలు, నన్ను ఆకాశానికెత్తేస్తున్నారు. ఇంకాసేపు మీరు పొగిడితే గాలిలో ఎగిరిపోతాను అంటూ నవ్వాడు.

ఆమె ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ—

"డాకరు వస్తున్నారు" నర్సు గొంతు వినిపించింది. అంతలోనే—

కిరణ్ గదిలోకి వచ్చి లైటు వేశాడు

"చీకట్లో పడుకోకపోతే, జీరో వాల్టు వేసుకోగూడదూ ...కరుణా!" చిరునవ్వుతో ఆమె వంక చూస్తూ అన్నాడు

డాకరును చూసూ మూతి మూడు వంకర్లు తిప్పి గోడవైపుకు తల తిప్పి పడుకుంది

"సారీ కరుణా ప్రొద్దుట్నుంచీ ఒకటే కేసులు. కొన్ని బర్కింటోలు కేసులు, మరికొన్ని అల్సర్ కేసులు ...ఇప్పటికి తీరిక దొరికింది క్వార్టర్సుకు పోయే ముందు దేవిగార్ని చూసిపోదామని వచ్చాను" దేవి అనే పదాన్ని వత్తిపలుకుతూ ఆమె చుబుకాన్ని తన వేపుకు తిప్పుకున్నాడు

తనపట్ల అతను చూపిస్తున్న అప్యాయతకు కరిగిపోయింది ఆమె కళ్ళలోనుంచికన్నీరుబుగ్గలమీదుగా జారాయి "ఛ....ఎందుకు కన్నీరు నేనున్నానుగా... నీకు ఆపరేషన్ చేసేది ఎవరనుకున్నావు? నేనే! .. పిచ్చి పిచ్చి ఆలోచనలు మాని సుఖముగా నిద్రపో...." అంటూ ఆమె బుగ్గను చిదిమాడు తర్వాత తన చేతుల్తో ఆమె కన్నీటిని తుడిచాడు. తన పిచ్చి.... తనకీ లోకంలో ఎవరూ లేరనుకొంటోంది. ఆప్యాయంగా, అనురాగంతో ఆత్రుతగా తనకు బ్రతుకంటే ఆశకలించే కిరణ్ తనకున్నాడు.

ఆమె కళ్ళముందు తెలని దుస్తులతో చచ్చిపోయే రోగికైనా బ్రతకాలనే ఆశకలించే డాక్టరు తనకున్నాడు.

నర్సులోనికి వచ్చి గ్లాసులోమందు కల్పి త్రాగమని యిచ్చింది కరుణకు· మందు తాగనని మొండికేసింది·

"ఇలాగైతే నిన్ను జీవితంలో భరించడం నాకుకష్టం అవుతుంది." అంటూ ఆమె భుజాలచుట్టూ చేతులు వేసి పొదవి పట్టుకుని బలవంతాన మందు త్రాగించాడు కిరణ్

కరుణ ఆ లాలన, గద్దింపు ప్రేమ కోసమే తపించింది. అవును, తను దురదృష్ట వంతురాలు కానేకాదు. నిజంగా తను అదృష్టవంతురాలు. కిరణ్ తనవాడు

ఆరోజు మళ్ళీ అడిగింది, అతని ముఖంలోకి చూస్తూ "...నిజంగా మీకు నేనంటే యిష్టమా డాకర్?"

ఒకక్షణం తెలబోయి ఆమెముఖంలోకి చూసి వెంటనే .."అదేం ప్రశ్న నా మాట మీద నమ్మకం లేదా. నువ్వు మామూలుమనిషివి కావాలనీ త్వరలో నేను చేయబోయే ఆపరేషను సక్సెసు కావాలని, నేనెప్పుడు ఆ సర్వేశ్వరుని కోరుకుంటాను."

ఆ క్షణంలో కరుణ ముఖంలో విద్యుల్లత విరిసింది

"నువ్వంటె నా కెంతో ప్రేమ, కరుణా" అన్న మాటలే ఆమెచెవులో గింగురుమన్నాయి

"పిచ్చిపిచ్చి ఆలోచనలు మాని సుఖంగా నిద్రపో?" లైటు ఆఫ్‌చేసి వెళ్ళిపోయాడు.

* * *

"భయమేస్తుందా...." ఆపరేషన్ థియేటర్లో కోరోఫాం ఎక్కిస్తూ అడిగాడు కిరణ్ లేదన్నట్లు తల వూపింది కరుణ కాని లోలోన ఏదో చిన్న కోరిక, ఏదో చెప్పాలని ఆమె పెదాలు అల్లలాడుతున్నాయి.

ఆమె ముఖంలో కదులాడుతున్న భావాన్ని పసికటి ఏం కావాలన్నటు అడిగాడు.

తననొకసారి గాఢంగాహతుకో! పెదాలపై ముదుపెటుకో! మన్నట్లు కొంటెగా, జాలిగా కళ్ళతో అర్థించింది.... అంతలోనే ఏమి చెప్పలేనట్లు నిస్సహాయంగా అతనివైపే చూస్తూ మత్తులోకి జారిపోయింది.

తృప్తిగా ఆమెవంక చూస్తూ తోటి డాక్టర్లవంక చూశాడు.

ఆమె ప్రాణంతో పోరాడుతూ చివరికి గంటన్నర తర్వాత ఆపరేషన్ థియేటర్లో నుండి బయటకు వచ్చాడు డాకర్ కిరణ్

ఆపరేషను సక్సెస్ అయింది. కానీ ఆనంతం షం పంచుకునే బంధు

# కార్టూన్ వేయడం ఎలా? 23

బి.వి. సత్యమూర్తి




కార్టూన్ వేసిన తరువాత కొన్ని అనవసరమైన ఇండియన్ ఇంక్ గీతలు వస్తాయనుకోండి (ARROWS వేసి చూపించిన చోట్లు) వాటిని వైట్ పోస్టర్ కలర్‌ని బ్రష్‌తో తీసుకుని కవర్ చేసేయాలి. అలాగే మనం అనవసరమనుకున్న, ప్రతీ గీతని పోస్టర్ కలర్‌తో తీసేయొచ్చు.



ప్రేమించు

"తాగుడు నీకు మొదటి శత్రువు. వెంటనే ఆ అలవాటు మానెయ్!" సలహా ఇచ్చాడు డోనుబాబు దాసుబాబుకి.

"అదేమిట్రా! శత్రువుల్ని కూడా ప్రేమించాలని విన్నను వ్వేకదురా బల్లగుద్ది చెప్పావ్!" ఆశ్చర్యంగా అన్నాడు దానుబాబు.

-యు హనుమంతరావు

(అమ్మనబ్రోలు)

వర్గం కరుణకు లేనందుకు నిరుత్సాహ పడ్డాడు

"పాపం కరుణ పిచ్చిపిల్ల" బాధగా నిట్టూరుస్తూ ముఖంపైన పట్టిన చిరుచెమటను తుడుచుకున్నాడు కిరణ్.

గంటలు గడిచాయి. కరుణకు తెలివి రాలేదు.

"క్రిటికల్ కేసు.... లాభంలేదు" అన్నారు మరో డాక్టరు కిరణ్‌తో.

"డాక్టర్! కరుణ నాడి ఆడటంలేదు. అంటూ కిరణ్ వున్న ఓ.పి. గదిలోకి దూసుకు వచ్చింది నర్సు.

"ఐ నో" అన్నట్లు నర్సు వంక చూశాడు. నర్సు వెళ్ళిపోయింది.

అతని కళ్ళలో నుంచి రెండు కన్నీటి బొట్లు రాలాయి.

ఆమె బ్రతకదని ముందే తెల్సిన కిరణ్, కనీసం శాంతంగానైనా ప్రాణాలు వదలటానికి తన చిన్న నటనతో ఆమె మనస్సును ల బర్చుకొని మనశ్శాంతిని కల్గించాడు. ఆమెకు ఆ తృప్తి కల్గించినందుకు తృప్తిగా నిటూర్చాడు కిరణ్. తన భార్యాబిడ్డల్ని తలుచుకుంటూ విరక్తిగా, దేవుని చేతిలో మనుష్యులు కీలుబొమ్మలు .. నిజమే అనుకున్నాడు కిరణ్. ❋